## క్లుప్తంగా

### అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ (నూజెండ్ల) : అనారోగ్యంతో బాధ పడుతున్న వినుకొండ మండలం ఏనుగు పాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీని యర్ నాయకులు నాగండ్ల రాజారావును వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పరామర్శించారు. ఈ సంద ర్భంగా బొల్లా మాట్లాడుతూ నియోజకవర్గం లోని కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని, పార్టీ పరంగా, వ్యక్తిగతంగా వైఎస్సార్ సీపీ కార్యక ర్తలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శావల్యాపురం: ఈనెల 27న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మ ణరావుకు ప్రథమ ప్రాధాన్య ఓటు వేసి గెలిపిం చాలని కోరుతూ మండలంలోని వేల్పూరు, గంటావారిపాలెం గ్రామాల్లో వివిధ ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రైతు సంఘం నేత బోయపాటి వెంకటరాయుడు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై స్పందించే లక్ష్మ ణరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సూరబత్తిని గోవిందరాజులు, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

నాదెండ్ల: సాతులూరు గ్రామంలో కొత్తగా ఏర్పడిన గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సుమారు 15 వేల జనాభా కలిగిన గ్రామంలో గ్రంథాలయం లేనందున, లైబ్రరీ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. మూడు ప్రాంతాల్లో స్థలాలు పరిశీలించారు. గ్రంథాలయ శాశ్వత భవన నిర్మాణం, అనుమతులు, నిధులు తదిత రాలపై చర్చించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### కుక్కలకు కు.ని. ఆపరేషన్లు



వినుకొండ(నూజెండ్ల): పట్టణ పరిధిలోని కుక్క లకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ (ఏబీసీ) కార్యక్రమాన్ని 3వ విడత చేపట్టామని మున్సి పల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో పట్టుకున్న కుక్కలను స్నేహ వెల్ఫేర్ సొసైటీ పర్యవేక్షణలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు తరలించి వాటికి యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేయడంతోపాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నట్టు వివరిం చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, మేస్త్రీలు అమ్ముకట్ల నాని, సాగర్, లక్ష్మయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### తురకపాలెంలో చోరీ

మాచవరం: ఇంట్లో ఎవరూలేని సమయంలో పట్టపగలే చోరీ జరిగిన ఘటన మండలంలోని తురకపాలెం గ్రామంలో ఆదివారం చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ దరియావతి సొంత పనులు నిమిత్తం పిడుగురాళ్ల వెళ్లాడు. కుంటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి రాగా ఇంటి తలుపు తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగ లగొట్టి అందులో ఉన్న రూ.90 వేలు నగదు, సుమారు 5 సవర్ల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందిం చగా, క్లూస్ టీం వచ్చి వేలి ముద్రల ఆధారాలు సేకరించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ తెలిపారు.

### రైతు వివరాలు నమోదు చేసుకోవాలి

గురజాల రూరల్: రైతు సేవా కేంద్రాల్లో రైతులు తమ వివరాలను ఏపీ ఫార్మర్ రిజి స్ట్రేషన్ వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఎం.సంధ్యా రాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వాలు అమలు చేసే పథకా లకు అర్హులవుతారని పేర్కొన్నారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విధిగా పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ జెరాక్సుతో పాటు బ్యాంకు ఖాతాకు లింకు అయి ఉన్న సెల్ ఫోన్ నంబరు తీసుకుని వెళ్లాలని పేర్కొన్నారు.

# శావల్యాపురి.. ప్రతిభా భేరి

## ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో శావల్యాపురం విద్యార్థుల సత్తా

- అర్హత సాధించిన 19 మంది
- ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.12 వేలు లబ్ధి
- నాలుగేళ్లపాటు ప్రయోజనం



ప్రతిభ చూపి స్కాలర్‌షిప్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శావల్యాపురం: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే పిల్లలకు ప్రతి ఏడాది నిర్వహించే జాతీయ ప్రతిభ ఉపకారవేతన పరీక్ష (నేషనల్ మీన్స్ కమ్ స్కాలర్‌షిప్ టెస్టు) ఫలితాల్లో శావ ల్యాపురం హైస్కూలు విద్యార్థులు 19 మంది అర్హత పొంది జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. శావల్యాపురానికి మంచి పేరు తెచ్చారు. గత ఏడాది డిసెంబరు నెలలో జరిగిన ప్రతిభ పరీక్షలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థులు అర్హత పొందారు. దీనివల్ల ఒక్కో విద్యార్థి బ్యాంకు ఖాతాలో సంవత్సరా నికి రూ. 12వేలు చొప్పున నాలుగేళ్లపాటు ఉప కార వేతనం జమవుతుంది. పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతతోపాటు విద్యను ప్రోత్సహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పరీక్షలు నిర్వ హిస్తోంది. 2015లోనూ ఈ పాఠశాల విద్యా ర్థులు 28 మంది ఎన్ఎంఎంఎస్‌కు అర్హత సాధించి అప్పట్లో జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకొచ్చారు.

### ఉపాధ్యాయుల బోధన వల్లే సాధ్యమైంది



ఉపకారవేతన నగదు నా విద్యా భివృద్ధికి ఉపయోగపడుతుంది. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేలా దోహదపడుతుంది. ఉపాధ్యాయుల బోధన వల్లే నేను ఈ పరీక్షలో అర్హత సాధించాను. టీచర్లు చెప్పిన అంశాలను క్రమం తప్పకుండా చదివటం ద్వారా ఎంపికయ్యాను.

– ఎస్.భవ్యశ్రీ, 8వ తరగతి విద్యార్థి, శావల్యాపురం

### టీచర్లు తర్ఫీదు ఇచ్చారు



మా పాఠశాల ఉపాధ్యా యులు మాకు మంచి తర్ఫీ దునిచ్చారు. పరీక్షల్లో ప్రతిభ చూపేలా ప్రోత్స హించారు. అందుకే ఉపకారవేతనానికి అర్హత సాధించాను. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులు ఇలాంటి పోటీ పరీ క్షలను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదుగుతారు.

– డి.గాయత్రి లక్ష్మి ప్రసన్న, 8వ తరగతి

### ఉపాధ్యాయుల సమష్టి కృషికి నిదర్శనం



జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్షలో జిల్లా స్థాయిలో 19 మంది విద్యా ర్థులు అర్హత పొందటం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి ఫలి తాలు సాధించటం ఉపాధ్యాయుల సమష్టి కృషికి నిదర్శనం.

– బోడ్డపాటి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు.శావల్యాపురం

## గొరిజవోలులో సినిమా సందడి

నాదెండ్ల: గొరిజవోలు గ్రామంలో సోమవారం నుం చి ఐదు రోజుల పాటు సినిమా షూటింగ్ జరగనుం ది. దీనికి సంబంధించి గ్రామంలో సినీ బృందం ఏర్పాట్లు చేశారు. గొరిజవోలు గ్రామానికి చెందిన సినీ హీరో శొంఠినేని శివాజీ, హీరోయిన్ లయ జోడీగా శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. దర్శకుడిగా సుధీర్‌శ్రీరాం, కెమే రామెన్‌గా రుత్విక్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్‌గా సందీప్ వ్యవహరిస్తున్నారు. హీరో శివాజీ నిజాయితీ గల పంచాయతీ కార్యదర్శి (ప్రభుత్వ ఉద్యోగి) రోల్‌లో నటించనున్నారు. అన్నమయ్య జిల్లా కొత్తకోట మండలం, హార్స్‌లీహిల్స్ గ్రామ లొకేషన్ తరహాలో గ్రామంలోని ప్రభుత్వ భవనాలపై పేర్లను మార్పు చేశారు. సోమవారం నుంచి ఐదు రోజులపాటు గొరిజవోలు గ్రామంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో షూటింగ్ జరగనుంది. షూటింగ్‌లో భాగంగా యడ్లపాడు మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన కొం డవీడుకోట, తూబాడు గ్రామంలోని నాలుగు కూడళ్ళ జంక్షన్ తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరపనున్నట్లు సినీ బృందం తెలిపింది.



సచివాలయ భవనంలో షూటింగ్ ఏర్పాట్లు చేస్తున్న సినీ బృందం

### గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

మరొకరికి గాయాలు



నకరికల్లు: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన మండలం లోని దేచవరం మిద్దె సమీపంలో ఆదివారం జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన వేల్పూరి నాగేశ్వరరావు, కసుకుర్తి సుమంత్(16)లు ద్విచక్ర వాహనంపై నరసరావుపేటకు బయలుదేరారు. మార్గమ ధ్యలో దేచవరం మిద్దె వద్దకు చేరుకొనే సరికి గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది. ఘటనలో బైక్ నడుపుతున్న వేల్పూరి నాగేశ్వర రావు, సుమంత్‌లకు తీవ్రగాయాలు కాగా కసుకుర్తి సుమంత్ అక్కడికక్కడే మృతి చెం దాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని నర సరావుపేట వైద్యశాలకు తరలించారు. మృ తుని తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా సురేష్ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



అచ్చంపేట: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగా యాలైన ఘటన మండలంలోని తాడువాయికి సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. వివ రాలు ఇలా ఉన్నాయి. పుట్లగూడెం గ్రామానికి చెందిన పల్లెలపాటి గురునాధం బైకుపై తాడు వాయి వెళుతుండగా ఎదురుగా వచ్చే లారీ ఢీ కొట్టింది. గురునాధం కుడి కాలుకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి 108 అత్యవసర వాహనంలో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. లారీ వేగంగా రావ డాన్ని బాధితుడు గుర్తించకపోవడం వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు భావిస్తున్నారు.

## నేడు కోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో పరివార దేవతాసహిత కోదండరామస్వామి



సంకీర్తన కార్యక్రమంలో భక్తులు

చిలకలూరిపేట: మండలంలోని మురికిపూడి గ్రామం ముదిరాజుపాలెంలో వేంచేసి ఉన్న పరి వార దేవతాసహిత శ్రీ కోదండరామస్వామి ఆలయ పంచమ వార్షికోత్సవం సోమవారం నిర్వ హించనున్నారు. దీనిలోభాగంగా వారం రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల పదో తేదీ నుంచి ప్రారంభించిన శ్రీరామనామ సప్తాహ్నిక సంకీర్తన దీక్షను సోమవారం ముగిస్తారు. విఘ్నేశ్వర పూజతో పంచమ వార్షికోత్సవం ప్రారంభించి, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. ఏర్పాట్లను కోదండరామస్వామి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

## నేటి నుంచి ఒప్పిచర్లలో బ్రహ్మంగారి తిరునాళ్ల


కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి తిరునాళ్ల సోమ, మంగళ వారాల్లో రెండు రోజుల పాటు జరగనుంది. ప్రారంభరోజు బ్రహ్మం గారి ఉత్సవాలకు శాస్త్రో క్తంగా అంకురార్పణ చేస్తారు. అనంతరం వీరబ్ర హ్మేంద్రస్వామి, గోవిందమాంబల కల్యాణాన్ని దంపతులు పీటలపై కూర్చుని నిర్వహించను న్నారు. రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించ నున్నారు. గ్రామంలో మహాన్నదానం కార్యక్ర మాలు జరగనున్నాయి. రాత్రికి బ్రహ్మం గారికి గ్రామస్తులు భారీగా విద్యుద్దీపాలతో ప్రభలు కట్టి గ్రామస్తులంతా మొక్కులు చెల్లించనున్నారు. గ్రామానికి తిరునాళ్ల శోభ వచ్చింది. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు, బంధువులు గ్రామా నికి చేరుకుంటుండడంతో గ్రామంలో సందడి నెలకొంది. మఠాధిపతి ఎం.వీరబ్రహ్మాచారి ఆధ్వ ర్యంలో గ్రామ పెద్దలు తిరునాళ్ల ఏర్పాట్లు చేస్తు న్నారు. బజారుకొక ప్రభ చొప్పున కట్టడానికి గ్రామస్తులు సన్నాహాలు చేస్తున్నారు.



వీరబ్రహ్మేంద్రస్వాముల వారి గుడి

## బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ రజతోత్సవాలు

పిడుగురాళ్ల: పట్టణంలోని వల్లెల గార్డెన్స్ నందు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యా లయం రజతోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జోన్ ఇన్‌చార్జి బీకే సవిత, విజయవాడ జోనల్ ఇన్‌చార్జి శాంత ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఉదయం 7 గంటలకు యోగా కార్యక్ర మంతో ప్రారంభించి మురళీ క్లాసు నిర్వహిం చారు. 10 గంటలకు యోగా, ధారణాయుక్త, యోగానుభూతి క్లాసు, బాబాకు భోగ్ నిర్వహిం చి మధ్యాహ్నం 12 గంటలకు రజతోత్సవాలను ఏర్పాటు చేశారు. అనంతరం మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సేవా కేం ద్రం ఇన్‌చార్జి బ్రహ్మకుమారి సుహాసిని తదిత రులు పాల్గొన్నారు.



రజతోత్సవంలో పాల్గొన్న సభ్యులు

## 5 కేజీల అండాశయ కణితి తొలగింపు

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ దత్త సాయి నర్సింగ్ హోమ్ నందు అండాశయ కణితిని ఆదివారం వైద్యులు తొలగించారు. ఈ సందర్భం గా డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... పట్టణానికి చెందిన సీహెచ్ పార్వతీ 10 రోజుల నుంచి కడుపు నొప్పి అని బాధపడుతూ దత్తసాయి నర్సింగ్ హోమ్‌ను సంప్రదించారని తెలిపారు. కొన్ని పరీక్షలు నిర్వహించి ఆమెకు అండాశయంలో కణితి ఉందని గుర్తించటం జరిగిందన్నారు. డాక్టర్ లలిత రాణి, డాక్టర్ వెంకట్ సహాయంతో వెంటనే ఆపరేషన్ నిర్వహించి ఐదు కేజీలున్న కణితిని తొల గించడం జరిగిందని తెలిపారు.



డాక్టర్లు తొలగించిన అండాశయ కణితి

### గొయ్యోమొర్రో



గణపవరం-కావూరు-లింగంగుంట్ల వెళ్లే రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కప్పల కాలువ మలుపు వద్ద రోడ్డు మీటరు మేర కోతకు గురైంది. పెద్ద గుంత ఏర్పడటంతో ఎంతోమంది ద్విచక్రవాహన దారులు ప్రమాదాల బారిన పడ్డారు. గుంతను గుర్తించేలా గతంలో కొందరు కర్రకు వస్త్రాన్ని కట్టి సూచికగా ఉంచారు. ప్రస్తుతం ఆ కర్ర కూడా లేకపోవటంతో వాహ నదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికై నా పాలకులు స్పందించి రోడ్డుకు మరమ్మ తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– నాదెండ్ల

## సేవాలాల్ మహరాజ్ జయంత్యుత్సవం

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం సంత్ సేవాలాల్ మహ రాజ్ జయంత్యుత్సవం నిర్వహించారు. ఈ సం దర్భంగా మహరాజ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా సేవాలాల్ సమితి నాయకులు కృష్ణానా యక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో అందరూ నడవాలని, ఆయన సిద్ధాం తాలు, బోధనలు పాటించాలని కోరారు. వినుకొం డలో సేవాలాల్ ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన కృషిని కొని యాడారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్‌లు అమ్మిరెడ్డి అంజిరెడ్డి, గంధంబాలిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఒ.ఆంజనేయులు, పుల్లయ్య, డి. గోవింద్‌నాయక్, సేవాలాల్ సమితి సభ్యులు పాల్గొన్నారు.



సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

## పాఠశాల డైమండ్ జూబ్లీ నిర్వహిద్దాం

నరసరావుపేట ఈస్ట్: బరంపేటలోని రామకృష్ణా ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకలను పాఠశాల ప్రతిష్ట పెంచేలా నిర్వ హించాలని పూర్వ విద్యార్థుల సంఘం నిర్ణయించిం ది. పాఠశాలలో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో డైమండ్ జూబ్లీ తొలి సన్నాహక సమావేశం నిర్వ హించారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రధానోపా ధ్యాయుడు బి.సత్యనారాయణసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన సంస్కృత పాఠశాల ఔన్నత్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యా ర్థులు ఏకం కావాలన్నారు. సమావేశంలో విద్యా వేత్త డీఏఆర్ సుబ్రమణ్యం, జూలకంటి సీతారా మాంజనేయులు, గట్టా శ్రీను, కోవూరి శ్రీనుబాబు, వి.వి.అంజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులు

## బీమాతో కుటుంబం సురక్షితం

పిడుగురాళ్ల: బీమాతో ప్రతి కుటుంబం సురక్ష తంగా ఉంటుందని ఎస్‌బీఐ పిడుగురాళ్ల మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వినీత్‌కుమార్, బజార్ బ్రాంచ్ మేనేజర్ సుధీర్ దూబే తెలిపారు. పిడుగురాళ్ల ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్, బజార్ బ్రాంచ్‌ల ఆధ్వ ర్యంలో బ్రాహ్మణపల్లిలోని ఎస్‌హెచ్‌జీ సభ్యుల శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మేనేజర్లు మాట్లాడుతూ... బీమా ప్రతి కుటుంబానికి ఆస రాగా ఉంటుందని తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వెంకటేష్ నాయ క్‌కు రూ.2 లక్షల బీమా నగదును అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ధనుంజయ్, ఆర్‌హెచ్ మురళీ మోహ న్, చందన, సచిన్, బ్రాహ్మణపల్లి, కామేపల్లి గ్రామాల సీసీ కె.రవి, వీవోఏలు, ఆర్‌పీలు, ఎస్ హెచ్‌జీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



బీమా నగదు చెక్కును అందజేస్తున్న మేనేజర్లు

## నేడు శివపార్వతుల శాంతి కల్యాణోత్సవం

మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో వేంచేసిన భ్రమరాంబ సమేత నాగేశ్వర స్వామి దేవస్థాన తిరుణాళ్ల వేడు కలను సోమవారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు వెల్లటూరి నాగేశ్వరశర్మ ఆదివారం తెలిపారు. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 7 గంట లకు గణపతి పూజ, 8 గంటలకు మహాన్యాసపూ ర్వక ఏకాదశ రుద్రాభిషేకం, స్వామివార్లకు పం చామృతాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 గంటలకు శివపార్వతుల వార్షిక శాంతి కల్యాణ మహోత్సవంను భక్తులు పీటలపై కూర్చుని నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు వేడుకలలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గ్రామంలో రాత్రి 4 భారి విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వామివారి వార్షిక కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామివార్ల దీవెనలు పొందాలని ఆయన కోరారు.



స్వామివారి మూలవిరాట్

## గుంతల్లేని రోడ్లే లక్ష్యం

నాదెండ్ల: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా రూ.1,180 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. త్వరలో పీపీపీ మోడల్‌లో ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. నాదెండ్ల మండ లంలోని కనపర్రు నుంచి సాతులూరు మధ్య జరుగుతున్న ఆర్ అండ్ బీ రోడ్డు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. నియోజకవ ర్గంలో ఎక్కడా గుంతలు లేని రోడ్లు ఉండాల న్నదే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జన సేన ఇన్‌చార్జి రాజారమేష్, నాదెండ్ల, యడ్ల పాడు మండలాల టీడీపీ పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబా ఉన్నారు.



సాతులూరులో రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

## ఆలయాల ప్రథమ వార్షికోత్సవం

శావల్యాపురం: మండలంలోని కనమర్లపూడి గ్రామం లోని పోలేరమ్మ,అద్దంకమ్మ, కనకమ్మ, మహాలక్ష్మమ్మ, పెద్దమ్మ, గంగమ్మ ఆలయాల ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఆదివారం నిర్వహించారు. గ్రామదేవతల సన్నిధిలో మహిళలు పొంగళ్లు పొంగించి పసుపు, కుం కుమ, గాజులు, కొత్త వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యుల సారథ్యంలో భారీ అన్నదానం నిర్వహించారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ

ముప్పాళ్ల: మండలంలోని సత్తెనపల్లి-నరసరావుపేట ప్రధాన రహదారిపై ఇరుకుపాలెం సమీపంలో టీవీఎస్ వాహనంపై అన్నతో కలిసి వస్తున్న మహిళ మెడలో బంగారు నానుతాడు లాక్కెళ్లిన ఘటన ఆదివారం జరి గింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన మేకల పద్మ, తన అన్న బద్దు రాఘవయ్యతో కలిసి నరసరావుపేట మండలం లోని సాతులూరు గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు హాజరై టీవీఎస్ ఎక్సెల్‌పై ఇంటికి వస్తున్నారు. ఇరుకుపాలెం సమీపంలోకి రాగానే వెన కాలే ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడు పద్మ మెడలోని బంగారు నానుతాడు లాక్కొని సత్తెనపల్లి వైపు వెళ్లిపోయాడు. ఆ మేరకు పోలీ సులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అయితే ఆగంతకుడు గోళ్ళపాడు వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై వెంబడిస్తున్నా డని, హెల్మెట్ ధరించి ఉన్నాడని బాధితులు పోలీసులకు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.సోమేశ్వరరావు తెలిపారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
BAJAJ MAXIMA CNG BS 6
2023 MODEL AP39 VD 4427
Cell : 99593 46623
D. No. 9-6-23, 2nd Floor, Arundalpeta, NARASARAOPETA.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసరావుపేట డివిజన్
99122 25439 (నరసరావుపేట)
90105 83302
90102 03704 (చిలకలూరిపేట)
97054 44152 (వినుకొండ)
Office mail : sakshigntadvt@gmail.com